వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 21 అక్టోబరు 2024



## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

**78 యూనిట్ల రక్త సేకరణ..**

**రక్తదానంలో కామారెడ్డి జిల్లా తెలంగాణకే ఆదర్శం...**

వాయిస్ టుడే కామారెడ్డి న్యూస్ : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో కర్షక్ బిఎడ్ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయ్యిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు పదివేలకు పైగా ఉన్నారని అలాంటి చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉందని ఇటీవల కాలంలో రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు లేకపోవడంతో చిన్నారులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సూచనల మేరకు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని,ఈ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న రక్తదాతలు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం జరిగిందని రక్తదానం చేసిన రక్తదాతలకు,సహకరించిన కళాశాలల యజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటివరకు 4000 వేల యూనిట్లపైగా రక్తాన్ని తలసేమియా చిన్నారులకు అందజేసి దేశంలోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కామారెడ్డి రక్తదాతల సమూహానికి,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) లకుచోటు దక్కడం జరిగిందని ఈ విజయానికి కారణం రక్తదాతలు,మీడియా ప్రతినిధులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,కిరణ్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,ఆర్కే విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి,శ్రీ ఆర్యభట్ట విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు చంద్రశేఖర్,ప్రిన్సిపాల్ దత్తాద్రి,సత్యనారాయణ హనుమంతరావు,విజయ్ కుమార్, నరేందర్ గౌడ్,రక్తదాతలు నిశాంత్ రెడ్డి,అంజల్ రెడ్డి, సాయికుమార్,శ్రీనివాస్ లు పాల్గొనడం జరిగింది.



## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్**

కామరెడ్డి వాయిస్ టుడే : కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో ముఖ్యతిథిగా పాల్గొన జిల్లా ఇంచార్జి ఎక్సైంజ్, పర్యటన శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు,ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందని అన్నారుప్రజా పాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో జిల్లాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు కూడా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి,సుభాష్ రెడ్డి తదితరులు కలరు.

## మహిళ దారుణ హత్య

కల్లూరు: తనతో కాపురం చేయాలంటూ ఒత్తిడి చేస్తున్న రెండో భార్యను, మూడో భార్య సాయంతో ఓ వ్యక్తి దారుణంగా హతమార్చిన ఘటన కల్లూరులో వెలుగుచూసింది. ఈ నెల 15న కల్లూరు పరిధిలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన విషయం విదితమే. ఈ కేసును పోలీసులు ఛేదించి నిందితులను రిమాండ్‌కు పంపారు. ఇందుకు సంబంధించిన వివరాలను కల్లూరు ఏసీపీ ఎ.రఘు ఆదివారం స్థానిక ఠాణాలో వెల్లడించారు. కల్లూరు మండలం లక్ష్మీపురానికి చెందిన భూక్య ప్రసాద్ ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. తల్లాడ మండలం పాయపూర్‌కు చెందిన కల్యాణితో 20 ఏళ్ల క్రితం వివాహం కాగా మధ్యలోనే ఆమెను వదిలేశాడు. ఆ తర్వాత భద్రాద్రి జిల్లా కొత్తగూడేనికి పనినిమిత్తం వెళ్లిన ప్రసాద్ అక్కడ నారాయణపురం నరసమ్మ(39)ను రెండో పెళ్లి చేసుకుని లక్ష్మీపురంలో కాపురం పెట్టాడు. ఏడాది నుంచి నరసమ్మతో సఖ్యత కొరవడింది. ఈ నేపథ్యంలో ఏపీలోని నెల్లూరు జిల్లా చల్లాయిపాలెంకు కరెంటు పనికి వెళ్లాడు. అక్కడ నెల్లూరి మల్లేశ్వరితో సన్నిహితంగా ఉంటూ ఆమెను మూడో పెళ్లి చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న నరసమ్మ స్టేషన్‌లో ప్రసాద్ తీరుపై ఫిర్యాదు చేసింది. కాపురానికి రావాలని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టింది. దీంతో ఆమెపై కోపం పెంచుకున్న ప్రసాద్ నరసమ్మను హతమార్చాలని పథకం రచించాడు. 'ఇద్దరం కలిసి ఉందాం, గొడవలు వద్దు మాట్లాడుకుందామ'ని నమ్మించి కొద్ది రోజుల క్రితం కల్లూరు శివారులోని పోట్రు కృష్ణయ్య మామిడి తోటకు పిలిపించాడు. అక్కడ ఆమెతో గొడవపడి తలభాగంలో చేతితో దాడి చేశాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన తర్వాత మల్లేశ్వరి సాయంతో నరసమ్మ మెడకు చీరను బిగించి హతమార్చారు. తర్వాత మృతదేహాన్ని పుల్లపుకుంటలో పడేసి వెళ్లిపోయారు. ఈ ఘటనపై విచారణ చేసిన పోలీసులు హత్యకు పాల్పడిన ప్రసాద్, మల్లేశ్వరిలను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. కేసును ఛేదించడంలో కృషి చేసిన సిబ్బంది పరుచూరి రమేశ్, చెన్నూరి అశోక్, సోమవరకు శ్రీనివాసరావులను అభినందించి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. సత్తుపల్లి గ్రామీణ సీఐ ముత్తు లింగయ్య, కల్లూరు ఎస్ఐ షాకీర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్యుడిపై ప్రైవేట్ రుణభారం?

**పేదోడి కి అప్పులు ఇవ్వని లిమిటెడ్ బ్యాంక్ లు**

**వడ్డీకే సరి పోతున్న సంపాదన**

**భారీగా ఆస్తుల తనఖా**

**అధిక వడ్డీ లాగుతున్న ప్రైవేటు సంస్థలు**

**రానున్నది ఆర్థిక ఉపద్రవం**




రాయికల్(వాయిస్ టుడే): దేశం అభివృద్ధి చెందాలంటే దేశంలో పౌరులు వృత్తి ఉపాధి వ్యాపార మార్గం లో ముందుకు సాగాలి తెలంగాణ రాష్ట్రం లో కానీ ఉన్న 99%శాతం మధ్యతరగతి పేద కుటుంబాలు అప్పుల ఊబిలో కురుక పోయి విలవిలాడుతున్నాయి అవసరానికి అప్పు దాన్ని తిర్చుటకు మరో అప్పు అంటూ తీసుకున్న నగదు ఋణం భారంగా మారింది. ఆస్తి ఉంటే చాలు రుణాలు ఇస్తామని ప్రవేట్ ఫైనాన్స్ సంస్థలు రోజుకు ఒకటి పుట్టుకొస్తున్నాయి అధిక వడ్డే లక్ష్యంగా అంతు పొంతన లేని నిబంధనలు పెట్టి రుణా గ్రస్తుల దోపిడీ చేస్తున్నారు,లిమిటెడ్ బ్యాంక్ ల చుట్టూ తిరిగి తిరిగి అలసి పోయి సులభంగా రుణాలు మంజూరు చేస్తున్న ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు ఫైనాన్స్ సంస్థల ఎజెంట్ లు గ్రామాలలో ఇళ్ల ఇళ్లు తిరుగుతూ లోన్లు ఇప్పిస్తామని,బ్యాంక్ ల కంటే తక్కువ వడ్డీకే వస్తుందని నమ్మించి వారి కున్న కాస్త ఇంటిని లేదా ఆస్తిని తనకా పెట్టుకుని వడ్డీ కి చక్రవడ్డీ ధర్మ వడ్డీ అన్నట్లుగా అనేక చార్జీలు వేస్తూ దోపిడీకి తెర తీస్తున్నారు.

కేవలం రుణం సులభంగా వస్తుందని వీళ్ళ దగ్గరికి వెళ్తే చెల్లించడం భారంగా మారుతుంది, సగటు వ్యక్తి నెలసరి రాబడి కంటే అత్యధికంగా నెలవారి చెల్లింపులు చెల్లించని యెడల భయాందోళన గురిచేస్తున్నారు అప్పటికి అప్పు చెల్లించడంలో జాప్యం చేస్తే సదరు రుణ గ్రస్తులకు నరకం చూపిస్తున్నారు. మీ ఇంటికి వస్తాం, నీ పరువు తీస్తాం అంటూ రౌడీలను తీసుకొస్తాం అంటూ బెదిరింపులకు దిగడంతో పాటు కేసులు పెడుతామంటూ వేధింపులు గురి చేస్తున్నారు, దాంతో ఉన్న దానికి మరి కొంత అప్పుచేసి నెలవారీ చెల్లింపులు చెల్లిస్తున్న సగటు రుణా భాదితులు ప్రవేట్ రుణ పద్మవ్యూహంలో చిక్కుక పోయారు.

### ఆస్తులన్నీ తనఖాలోనే..

ఇటీవల ఓ మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించగా ఆయా గ్రామాల జనాభాలో అత్యధిక మంది ప్రజలు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలలో ఆస్తులు తనఖా పెట్టి అవసరానికి అప్పు పొంది దానిని మరలా తిరిగి చెల్లించుటకు అష్ట కష్టాలు పడుతున్నట్లు తేలింది. తీసుకున్న దానికంటే చెల్లించేది దాదాపు మూడు నుండి ఐదు కొన్నింటిలో పది రేట్లు అధికం కావడంతో పరువు ప్రతిష్ట కోసం పాకులాడే రుణా గ్రస్త భాదితులు అష్ట కష్టాలు పడుతు అప్పు కడుతున్నారు. ముఖ్యంగా రైతులు కూడ ప్రవేట్ ఫైనాన్స్ అప్పుల ఊబిలో పడడం అత్యంత బాధాకరమైన విషయం ఇదే మరింత భయందోళన కు గురిచేసే అంశం ఎందుకంటే పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక ఇప్పటికే అనేక ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు ఇలాంటి ఫైనాన్స్ ల ఊబిలో పడితే బయట పడడం గగనమే కాగ వడ్డీ, చార్జీల భారం. పుట్టగొడుగుల్లా రోజుకు పట్టి పుట్టుకొస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు కేవలం ఆస్తుల తనఖా పై రుణాలు ఇవ్వడం చూస్తుంటే దీని వెనుక విదేశీ శక్తులేమైనా ఉన్నాయా అనే సందేహాలు రాక మానవు భారతీయుల అస్తిత్వాన్ని మనోధైర్యాన్ని దెబ్బ తీసి మానసికంగా శారీరకంగా బానిసలను చేసుకొనే పరోక్ష ప్రక్రియ లా అనిపిస్తుంది ఆర్థిక లేమి వలన మనకు తెలియకుండానే మనపై మరో ఆర్థిక యుద్ధం ప్రకటించినారో ఏమో ? అనే సందేహాలు రాకమానవూ

### ఆర్థిక ఉపద్రవం తప్పదా?

ఇప్పటికే ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న మధ్య తరగతి పేద జీవితాలు ప్రైవేటు రుణాల బానిసత్వంలో మగ్గుతుండడంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం పరిణమిల్లి అవకాశం ఉంది సాధారణంగా ఒకటి రెండు శాతంగా ఉండే బ్యాంక్ ల వడ్డీ ఇక్కడ యాభై నుండి అరవై శాతంగా ఉండడం మరింత ఆందోళన కలిగించే అంశం గ్రామ గ్రామానికి ప్రత్యేక ఏజెంట్లను నియ మించుకున్న ఆయా సంస్థలు వారి ద్వార రుణాలు లబ్ధిదారులను ఎంపిక చేసుకొని వారి ఆస్తులను గుప్పెట్లో పెట్టుకుంటున్నారు దీంతో పేద మధ్య తరగతి సామాన్య జీవితాలు క్రమంగా రుణ బానిసత్వం లోకి వెళ్లిపోయి తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని దేశం ఎదుర్కొనే అవకాశం ఉంది అని ఆర్థిక తత్వ వేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

### ప్రజలకు రుణాలు ఇవ్వని బ్యాంక్‌లు..

కుబేరులకు వ్యాపార దిగ్గజాలకు అనేక రకాల సౌలభ్యాలు చేస్తూ నిలిచి మరియు రుణాలు ఇచ్చే ప్రభుత్వ మరియు లిమిటెడ్ బ్యాంకులు పేదవాడు రుణము అడిగితే చులకనగా చూస్తారు ఐటీ కావాలని జీఎస్టి కావాలని లేనిపోని నిబంధనలు చెప్పి బ్యాంకుల చుట్టూ తిప్పించుకుని చివరికి సిబిల్ లేదంటూ వెనకకు పంపుతారు అదే ప్రైవేట్ రుణాలు సులభంగా రావడం అనేక మంది అటు వైపు వెళ్లడానికి కారణం అవుతుంది దీంతోపాటు ప్రజలు దోపిడికి గురి కాగా బ్యాంకులకు వచ్చే ఆదాయం కూడా తగ్గుతుంది ఇది గ్రహించి నిబంధనలో సడలింపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది, బ్యాంకులు ప్రతి ఖాతాదారులకు ఒకే విధమైన గౌరవం ఇచ్చినప్పుడు సేవలందించినప్పుడు ఇది సాధ్యమవుతుంది వేల కోట్లు లక్షల కోట్లు రుణాలు తీసుకొని ఎగవేత చేస్తున్న బడా బాబుల రుణాలు సైతం మాపి చేసి వాటిని చార్జీల పేరా మరలా వినియోగదారుల పెన భారం వేస్తున్నారు అదే ఓ సామాన్యుడు ఏగవేత చేస్తే వాన్ని విడిచిపెట్టారు కదా బడా బాబు లపై ఎందుకు అంత ప్రత్యేకత సామాన్యుడికి ఎందుకింత వ్యతిరేకత బ్యాంక్ ల యాజమాన్యాలు వారి తీరు సవరించుకోకుంటే అన్ని బ్యాంకులు దివాలా తీయడం ఖాయం ప్రైవేట్ సంస్థలు మరింత ఖాయం వృద్ధి చెందడం చూస్తాం.

### నిబంధనలు పాటించారు..

ప్రజలకు సేవ చేయుటకు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని చెప్పున్న ప్రవేట్ సంస్థలు ధనార్జనే ధ్యేయంగా దోపిడీ చెయ్యడంతో అనేక మంది ఇబ్బందులు పడుతున్నారు,ప్రభుత్వాలు వీరిని పట్టించుకోకపోవడంతో ఇష్ట రాజ్యంగా సాగుతుంది వీళ్ళ తీరు అందుకు సంబంధిత అధికారులు ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీలపై దృష్టి సారించింది నిబంధనలు అనుసరించేలా చర్యలు తీసుకుంటే రుణా భాదితు లకు కొంత మేలు జరుగుతుంది.



## ఉమ్మడి జిల్లా వాలీబాల్ క్రీడలకు ఎంపికైన గట్టేపల్లి విద్యార్థులు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 20(వాయిస్ టుడే) సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం జరిగిన ఆరవై ఎనిమిదవ పాఠశాలల అండర్ 14, 17 బాల బాలికల పెద్దపెల్లి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థులు సానియా, ఎస్ శ్రావణి, కే సంతోష్,లు ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది, ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య , హెచ్ ఎం వి.అన్నపూర్ణ , పీ డి,ప్రణయ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించడం జరిగింది.

# టీఆర్ఎస్ నాయకుని ఆరోపణలను ఖండిస్తున్నాం: బెస్తచంద్రం

వాయిస్ టుడే న్యూస్ రాజంపేట అక్టోబర్ 20 : రాజంపేట గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకుడు అందాల రమేష్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ పత్రికలో వచ్చిన వార్తలపై వివరణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, "టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అవకతవకలు, అవినీతి జరిగిందని సాక్ష్యాలతో చెప్పగలమని" తెలిపారు.



### టిఆర్ఎస్ నేత పై తీవ్ర విమర్శలు..

బెస్త చంద్రం మాట్లాడుతూ, "అందాల రమేష్, నువ్వు మా ప్రభుత్వం మీద విమర్శలు చేయడానికి నైతిక హక్కు లేదు. గతంలో నీ కాళ్ళుపడిన అవినీతి పద్ధతుల గురించి ప్రజలు సరిగ్గా తెలుసు. నీ గత రికార్డ్‌ని చూస్తే గ్రామంలో కబ్జాలు చేయడం, హత్య కేసుల్లో ముడుపులు తీసుకోవడం వంటి చర్యల్లో పాల్పడినట్లు మాకు తెలిసిన సమాచారం ఉంది. నీకు ఉన్న క్రైమ్ చిట్టా మొత్తం మా దగ్గర ఉంది. నీవు చేస్తున్న ఆరోపణలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంటాయి. నిజానికి నువ్వే అవినీతికి ప్రధాన కారణవు" అని మండిపడ్డారు.

### రైతు వేదిక నిర్మాణంలో అవినీతి

"రైతు వేదిక నిర్మాణం విషయంలో నీవు ఎంచుకున్న మార్గం పూర్తిగా అవినీతి పూరితమైంది. నిర్మాణంలో అదనంగా ఎస్టిమేషన్ చేసి డబ్బులు దొబ్బుకునేందుకు ప్రయత్నించావు. నిర్మాణ పనులు మరింత పెడదిడిగా చేసి, ప్రజల నిధులను దుర్వినియోగం చేసావు. రైతుల కోసం చేయాల్సిన పనుల్లో కూడా అవినీతి చేసేంత వరకు దిగజారిపోయిన నువ్వు, ఇప్పుడు మేము తీసుకుంటున్న మంచి చర్యలను విమర్శించడం సిగ్గుచేటు" అని అన్నారు.

### బీఆర్ఎస్ నాయకుల నియామకాలు..

"గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు కమిటీలను నియమించేటప్పుడు ఎలాంటి ప్రజా సభలు పెట్టకపోవడం, గ్రామస్థులను నామినేట్ చేయడం పూర్తిగా వివక్షపూరిత చర్యలు. అప్పుడు నువ్వు చేస్తున్న అక్రమాలను గ్రామస్థులు చూసారు. కానీ ఇప్పుడు మాకు ప్రజలు అధికారం ఇచ్చి పాలన చేపట్టే అవకాశం ఇచ్చారు. మేము రైతులకు సుశక్తంగా సహాయం చేసేందుకు కంకణబద్ధులం" అని బెస్త చంద్రం స్పష్టం చేశారు.

### రుణమాఫీ పై వివరణ

"గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న రుణమాఫీ కార్యక్రమం పూర్తిగా సరిగా అమలుకాక, రైతులు తీవ్రంగా నష్టపోయారు. అప్పటి రుణమాఫీ రైతుల సమస్యలను పరిష్కరించకపోయినా, ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించిన రుణమాఫీ మాత్రం సమర్థంగా అమలు జరుగుతోంది. ఒక్క దఫాలోనే రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేయబడింది. మిగిలిన రైతులకు డిసెంబర్లో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయనున్నామని మన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు," అని ఆయన అన్నారు.

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు:

"ప్రస్తుత ప్రభుత్వం రైతులకు వివిధ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తోంది. రైతు బంధు పథకం కింద త్వరలోనే నిధులు విడుదల చేయబడతాయని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంతేకాక, 'గ్రామ గృహజ్యోతి' పథకం కింద గ్రామాల్లో ఉచిత విద్యుత్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇందిరా గృహాలు వంటి పథకాలు అమలు చేస్తోంది. ఇవన్నీ చూస్తున్న టిఆర్ఎస్ నాయకులు రాజకీయంగా దిగజారిపోతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని' ఆయన అన్నారు.

### టిఆర్ఎస్ నాయకుల డ్రామాలు..

"టిఆర్ఎస్ నాయకులు గడచిన కాలంలో ప్రజలను మోసం చేసి, వారిని పాలించి, ఇప్పుడు మమ్మల్ని విమర్శించడం చాలా దారుణం. నువ్వు చేస్తున్న డ్రామాలు గ్రామస్థులందరికీ తెలిసిందే. ఇకముందు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే, నువ్వు తగిన గుణపాఠం నేర్చుకుంటావు" అని బెస్త చంద్రం హెచ్చరించారు.

### కిసాన్ సెల్, యువజన సంఘం ప్రతినిధుల మద్దతు:

ఈ సమావేశంలో యువజన సంఘం అధ్యక్షుడు ఇమ్రాన్ అలీ, కిసాన్ సెల్ అధ్యక్షుడు సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొలుపుల బాలరాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, "ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి. పలు ఆరోగ్యకరమైన పథకాలు అమలు చేస్తుండటం ప్రజలకు సంక్షేమం చేకూర్చే విధంగా ఉందని" పేర్కొన్నారు.

### ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలను నిరాకరించిన నేతలు

ఈ పత్రిక విలేకరుల సమావేశంలో పలువురు ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకుడి చేసిన తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ, బెస్త చంద్రం నేతృత్వంలో తీసుకువస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు చూస్తున్నారని తెలిపారు. "గ్రామ ప్రజల హక్కులను పరిరక్షించేందుకు, వారి సంక్షేమానికి మా ప్రభుత్వ కట్టుబాట్లు సుస్పష్టంగా ఉంటాయి" అని వారు అన్నారు.

**హెచ్చరికలు:** టిఆర్ఎస్ నాయకుడికి హెచ్చరికలు జారీ చేస్తూ, "ఇకముందు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తే, నీకు తగిన బుద్ధి చెప్పడం తప్పదు. నీవు చేసే అవినీతికి చరమగీతం పలికించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. నీవు ఎంతగానో కష్టపడినప్పటికీ, ప్రజలు నీను తిరస్కరిస్తారు. మాకు ప్రజల మద్దతు ఉంది, మేము ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించేందుకు శ్రమిస్తున్నాం," అని ముగించారు..